తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 23 జులై 2025 | పేజీలు : 8

Follow :


## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మిర్యాలగూడలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాటి



**మిర్యాలగూడ, జూలై 22 (జనంసాక్షి)**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల వంటివి ఆత్మగౌరవం పెంచే కార్యక్రమాలని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇక్కడి ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ముఖ్యంగా ప్రతిష్టాత్మకమైన సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ ఇక్కడ నుండే జరగడం సంతోషమని చెప్పారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, అది ప్రజల హక్కు అని అన్నారు. అదే సమయంలో ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ లక్ష్యం**



ప్రతి పేదవాడికి పార్టీలకతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదలకు మేం ఆశ చూపించాం. ప్రతి అర్హునికి కార్డు మంజూరు చేసి, సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలన్నదే మా లక్ష్యం, అని చెప్పారు. గతంలో రేషన్ ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతిలో పోయేదని, ఇప్పుడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారులకే ఉపయోగపడేలా మిగతా 2లో



## జికే సినీప్లెక్స్ ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జులై 22 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సాగర్ రోడ్ గల విష్ణు షాపింగ్ మాల్ లో మంగళవారం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జికె సినీప్లెక్స్ థియేటర్?ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని జికె సినీప్లెక్స్ ప్రారంభించారు. అనంతరం కాసేపు సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ అలసిన మనసులకు ఆహ్లాదాన్ని అందించే ఆలయమే సినిమా థియేటర్? అని ముఖ్య అతిథిలుగా వచ్చిన వారు అభిప్రాయపడ్డారు. జీకే సినీ ప్లెక్స్ యజమానులు గవ్వ నరేందర్ రెడ్డి, కిన్నెర వెంకటేష్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, శీలా వెంకన్నలు ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నరసింహ, వడ్త్య దేవేందర్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఎంపిపిలు మేకల శ్రీనివాస్ యాదవ్, బిక్కు నాయక్, భవాని పవన్ కుమార్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి సైదులు, గంధం సురేష్, కైసర్ ఖాన్, కోట్ల జగదీష్ పటేల్, నీలం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోనీ పలు గ్రామాలలో వీధిలైట్లు వెలగక అంధకారంలో గ్రామ ప్రజలు

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ



**పెన్ పహాడ్ జులై 22 (జనం సాక్షి) :**

మండలంలోని పలు గ్రామాలలో వీధిలైట్లు వెలగక అంధకారంలో గ్రామ ప్రజలు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని, స్వంత ఖర్చులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే మోటార్లకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందని అన్నారు. వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం, ఏ సమస్య వచ్చినా పరిష్కార బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. అదేవిధంగా పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



మర్రిగూడ,జూలై 22 (జనంసాక్షి)

రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం, బుధవారం ఉదయం 11.00 గంటకు గుమ్మకొండ కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు రేషన్ కార్డు ల పంపిణీ ఈ కార్యక్రమం జరుగుతుందని మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరు అవుతారని లబ్ధిదారులు సకాలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి చేరుకోవాలని కోరారు.

## ఆవిష్కరణలకు దన్నుగా ఏటీఎల్

**పెన్ పహాడ్ జులై 22 (జనంసాక్షి) :**

ఆవిష్కరణలకు దన్నుగా అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్) ఉపయోగపడుతుందని కోర్సు డైరెక్టర్ జనార్ధన్ అన్నారు. పిఎంశ్రీ మోడల్ స్కూల్ అనాజిపురం లో మంగళవారం సమగ్ర శిక్ష తెలంగాణ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన వర్క్ షాపును పాఠశాల ప్రిన్సిపల్ కోడి లింగయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా కోర్సు డైరెక్టర్ జనార్ధన్ విచ్చేసి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకర మైనదని, టెక్నాలజీతో పిల్లలు సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. దీని కోసం ప్రభుత్వం 10 లక్షల రూపాయలు వెచ్చించి అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సిద్ధం చేసిందని అన్నారు. ల్యాబ్ లో త్రీడీ



ప్రింటర్లు రోబోటిక్స్ కిట్లు, ఎలక్ట్రానిక్స్ కిట్లు, ఇతర ఆధునిక పరికరాలను అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులు స్టెమ్ (సైన్సు, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగంలో తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి అదే విధంగా సమస్యల పరిష్కార ఆలోచనలు పెంపొందించడానికి అవకాశం ఉంటుందని సూచించారు. దీనిలో రోజువారి జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారాలను కనుగొన డా నికి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని వీటన్నిటిపై ఉపాధ్యాయులకు పూర్తి స్థాయి శిక్షణ నిర్వహించే విధంగా ఈ కార్యశా



లను రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ల్యాబ్ మా విద్యార్థులు రోబోటిక్స్, 3%ూ% ప్రింటింగ్, మెకానికల్ ,పైతాన్ ప్రోగ్రామింగ్ వాటికి సంబంధించిన ప్రయోగాలు చేయడానికి ఉపయోగపడుతుందని ప్రధానో పాధ్యాయుడు కోడి లింగయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు కిరణ్, శంషాద్ అదేవిధంగా జిల్లాలోని తొమ్మిది పాఠశాల నుండి 27 మంది ఉపాధ్యాయులు తదితరులు హాజరైనారు.




## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

### అర్హత లేని వారు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహించరాదు

### ప్రైవేట్ హాస్పిటళ్లలో జన్మించిన వారి వివరాలను హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

లింగ నిర్ధారణ చేయటం చట్ట రీత్యా నేరమని, అది ఎవరు చేసిన ఎవరు సహకరించిన చట్టరీత్యా తీవ్ర పరిణామాలకి గురి కావాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆథారిటి కమిటీలో జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిపిఎన్ డిటి చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం మిగతా 2లో

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

**❍ప్రచార బాధ్యతలను సైన్యం వలే నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలి ❍ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తాం ❍స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి ❍ ఏఐసీసీ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**




**సూర్యాపేట (ప్రతినిధి)(జనంసాక్షి):** ప్రభుత్వఅభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి ఒక సైన్యం కావాలని ఏఐసీసీ సెక్రటరీ,ఉమ్మడి జిల్లా పార్టీ ఇంచార్జి సంపత్ కుమార్ అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, పునర్ నిర్మాణ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి పదవులు దక్కుతాయన్నారు. సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు.గత ప్రభుత్వపు పదేళ్ల పాలనకు వ్యతిరేకంగా పని చేసి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారని అన్నారు.సూర్యాపేట నియోజకవర్గం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,రాబోయే ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని రైతులు భరోసా తొమ్మిది వేల కోట్లు ఇచ్చిందని, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని, ప్రజలు సానుకూల వైఖరితో ఉన్నారని,ప్రతి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభిస్తుందని అన్నారు.సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని తెలిపారు.పార్టీ జెండా పట్టుకొని పదేళ్ల నుంచి కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు పార్టీ పదవులు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, నాయకులు చకిలం రాజేశ్వరరావు,కోతి గోపాల్ రెడ్డి,సురేష్ రావు,వీరన్న నాయక్, కక్కిరేణి శ్రీనివాస్,వేములకొండ పద్మ, చింతమల్ల రమేష్,తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గుడిపాటి నరసయ్య, ఎలిమినేటి అభినయ్,తండు శ్రీనివాస్ యాదవ్,జావెద్ బేగ్,శ్రీనివాస్, నాగుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

అర్హత లేని వారు హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహించరాదని ఆదేశించారు.వైద్య అధికారులు తనిఖీలు చేసినప్పుడు అర్హత లేని వారు నిర్వహిస్తే ఆ సెంటర్ అనుమతి రద్దు,ఎక్విప్మెంట్ సీజ్ చేయాలని సూచించారు.జిల్లాలో 44 స్కాన్ సెంటర్లు పని చేస్తున్నాయని, అర్హత లేకుండా నిర్వహిస్తున్న మూడు స్కాన్ సెంటర్లను సీజ్ చేయటం జరిగిందని తెలిపారు.వారిని చట్టం ప్రకారం కోర్ట్ కి అప్పగించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు.క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం బిల్డింగ్ అనుమతులు, ఫైర్ డిపార్ట్మెంట్ అనుమతులు ఉన్న వాటికే హాస్పిటల్ కి అనుమతి ఇవ్వాలని, ధరల పట్టిక ప్రతి హాస్పిటల్ లో, డయాగ్నస్టిక్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు.ప్రైవేట్ హాస్పిటల్ లో జన్మించిన వివరాలు హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు.జిల్లా జడ్జి లక్ష్మి శారద మాట్లాడుతూ గర్భస్రావం చేస్తున్న హాస్పిటల్స్ ను, లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్లను అధికారులు గుర్తించి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పిసిపిఎన్ డిటి యాక్ట్ పై ప్రజలకి లీగల్ అవేర్నెస్ కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్, పిఓపిసిపిఎన్ డిటి నాజియా, ఐఎంఎ మెంబర్ ఆనంద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వం వ్యవస్థను మెరుగుపరిస్తోందన్నారు. తాను సభాముఖంగా హామీ ఇచ్చినట్లు, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నెరవేరుస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులంతా బాధ్యతతో పనిచేయాలి, అని సూచించారు. అలాగే, అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వడం కూడా ప్రభుత్వ కర్తవ్యం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొత్తగా సుమారు 15 వేల రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. రేషన్ కార్డులు రానివారు ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తెలిపారు.

లిపదేళ్ల కాలయాపన ఏడాదిలోనే తొలగిపోయిందిలి

టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో అమలు చేస్తానన్న నూతన రేషన్ కార్డుల పంపిణీ పదేళ్ల పాటు కాలయాపన జరగగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేయబడిన ఏడాది లోపే నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామనీ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఏదీ ఇవ్వకపోగా, పాత కార్డుల్లో పేర్లు కూడా జోడించలేకపోయింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటం అభినందనీయం, అన్నారు. దళితులు, బీసీలకు సరైన విధంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 11691 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, వీటితోపాటు 14 వేల 465 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల మేనేజర్ హరీష్, తాసిల్దార్ సురేష్, డిప్యూటీ తాసిల్దార్,, ఆర్ ఐ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగు, సాగునీరు అందించాలి : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**చౌటుప్పల్ జూలై 22 (జనం సాక్షి):** హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న చౌటుప్పల్ మండలంలో త్రాగునీరు, సాగునీరు లభించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం కింద చౌటుప్పల్ మండల కేంద్రంలో పైలాన్ నిర్మించినప్పటికీ, అక్కడి నుంచి పైప్‌లైన్ వేయక ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 2011 జనాభా గణాంకాల ప్రకారం అప్పట్లో 30,000 జనాభాను దృష్టిలో ఉంచుకుని కేటాయింపు చేసిన ప్రభుత్వం, ప్రస్తుతం ఒక్క లక్ష జనాభా ఉన్నా సరిపోయే నీటి సరఫరా చేయడం లేదని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలోని పిలాయిపల్లి కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, లక్కారం, తంగడిపల్లి, మల్కాపురం, నాగారం, పీపల్ పహాడ్, కైతాపురం చెరువులకు నీరు మళ్లించే డిండి ప్రాజెక్టును అత్యవసరంగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను ఈ చెరువులకు మళ్లించి, సాగు అవకాశాలను కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల ప్రాథమిక అవసరమైన త్రాగునీటిని కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రస్తుత జనాభా ప్రకారం తగిన నీటి సరఫరా చేపట్టాలని, మిషన్ భగీరథలో పైప్‌లైన్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, బదుల సుధాకర్, రోండి నరసింహ, కొండూరు వెంకటేష్, నీలం బిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ. దాసరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్.. బైక్ లను ఢీకొట్టిన కారు



**భూదాన్ పోచంపల్లి, జూలై 22(జనం సాక్షి):** మద్యం మత్తులో ఒక వ్యక్తి నడుతున్న కారు మూడు బైక్ లను ఢీకొట్టడంతో బైక్ డ్యామేజ్ అయిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి ఉడతల లోకేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో స్కోడా రాపిడ్ కార్ నెంబర్ టీఎస్ 09 ఈఎక్స్ 2539 గల కారుతో అతివేగంగా డ్రైవ్ చేస్తూ సురపల్లి భూషణ్ ఇంటిముందు పార్క్ చేసినటువంటి మూడు బైకులను ఢీ కొట్టగా పల్సర్ బైక్ నెంబర్ టీఎస్ 30 ఎల్ 5416, యాక్టివా నెంబర్ టిఎస్ 30 డి 3089, గ్లామర్ బైక్ నెంబర్ టీఎస్ 05 ఇబి 2388 గల బైక్ లు డ్యామేజ్ అయినవని, సూరపల్లి భూషణ్ ప్రమాదం జరిగిన వెంటనే కారు నడిపే వ్యక్తిని నిలదీయగా తాగిన మైకంలో అసభ్యకరంగా దూషించారని తెలిపారు. సూరపల్లి భూషణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు.

# లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయపు చెక్ లను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో 9 లక్షల ఇరవై మూడు వేల రూపాయల 27 చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడమే గాక, ఎల్‌ఓసీ లను పెద్ద సంఖ్యలో మంజూరు చేసి పేదలకు ఉపయోగపడే విధంగా చొరవ చూపించామన్నారు. ఇప్పటి వరకు సూర్యాపేట నియోజకవర్గంలో తమ ద్వారా 205 పైగా ఎల్‌ఓసిలను మంజూరు చేయించినట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముస్తాబావుతున్న పి ఆర్ జి ఫంక్షన్ హాల్

**బీబీనగర్ జులై, 22 (జనంసాక్షి)**
బీబీనగర్ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు విచ్చేయుచున్న ప్రతినిధులకు మరియు సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ ముస్తాబ్ అవుతున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలియజేశారు. మంగళవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను నాయకత్వం తో కలిసి నర్సింహ పరిశీలన చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు వేలాద ఎకరాల భూములను పంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికీ పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలని పోరాటాలను నేటికీ కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలో 80 కేంద్రాలకు పైగా లక్షలాదిమంది గుడిసెలు వేసుకొని ఇంటి పట్టా కోసం ఎదురు చూస్తున్నారని వారందరికీ పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రాల్లోని పేదలకు అమలు చేయాలని, ఉపాధికి నిధులు కేటాయించి పథకానికి రక్షణ కల్పించాలనే ఉద్యమాలు కూడా కొనసాగిస్తు న్నామని తెలియజేశారు. రాష్ట్రంలో కూలీలు, పేదలు నివసిస్తున్న వాడల అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ప్రధానంగా ఉపాధి హామీ పథకం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి, రాష్ట్రంలో మిగులు భూముల పంపకం, కనీస వేతనాలు జీవో అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి చర్చించి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలను చేపట్టేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని



నర్సింహ తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఇంకా ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, రైతు సంఘం మండల నాయకులు రేస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భార్య వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్య

### మర్రిగూడ మండలం,కమ్మగూడ,బోజ్యా తండాలో విషాదం

**మర్రిగూడ, జూలై 22 (జనం సాక్షి)**
భార్య వేధింపులు భరించలేక యువకుడి ఆత్మహత్య,నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం,కమ్మగూడ,బోజ్యా తండాలో విషాదం,మంగళవారం ఈ సంఘటన జరిగింది. మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలంలోని కమ్మగూడ గ్రామ పంచాయతీ పరిది లోని బోజ్యా తండా కు చెందిన కరంటోతు అనిల్ వయసు 30 అనే యువకుడు తన భార్య మంజుల వేధింపులను భరించలేక గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు,మృతుడి తల్లి కమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.ప్రాథమిక సమాచారం మేరకు అనిల్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో మానసిక ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుడి కుటుంబ సభ్యులు ఈ సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## పిఎసిఎస్ ఆకస్మికంగా తనిఖీ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్..

**మిర్యాలగూడ, జూలై 22 ( జనం సాక్షి)**
మిర్యాలగూడ మండల కేంద్రంలో పిఎసిఎస్ ను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సొసైటీ స్టాక్ బోర్డ్ స్టాక్ రిజిస్టర్ తప్పకుండా నమోదు చేయాలని రైతుల నుంచి ఆధార్ కార్డులను తీసుకొని రైతులకు యూరియాను ఇవ్వాలని తెలిపారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని సరిపడ యూరియా అందుబాటులో ఉందని యూరియా గురించి ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎవరైనా సరే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అధికారి సైదా నాయక్ మిర్యాలగూడ తాసిల్దార్ ఎస్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్. లింగోటం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**చౌటుప్పల్ జూలై 22 (జనం సాక్షి):**
మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో నూతనంగా రేషన్ కార్డుల మంజూరైన లబ్ధిదారులకు గ్రామ ప్రత్యేక అధికారి గ్రామ కార్యదర్శి చేతుల మీదుగా లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కాంగ్రెస్ నాయకులు బీమిడి ప్రదీప్ జీ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ,ఎర్ర విక్రమ్,బోడిగే ఆనంద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పరి సాయి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి,రాచకొండ ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఢిల్లీ చంద్రకళ, గంగాపురం నరహరి, ఢిల్లీ నాగరాజు రెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్లు రాచకొండ నర్సింహా, వనం రాజు, నాయకులు బాతరాజు రాజీవ్, ఆకుల మధు, మాజీ వార్డు సభ్యులు చేగురి వాణి, చెన్నగోని వినోద్, బాతరాజు ధనంజి, వనం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చిరస్మరణీయులు దాశరథి కృష్ణమాచార్యులు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నా తెలంగాణ కోటి రత్నాలవీణ నినాదంతో ప్రజలలో తెలంగాణ స్ఫూర్తిని జ్వలింపజేసిన మహనీయుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు అని పూర్వ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ న్యాయవాది జె.శశిధర్ అన్నారు.మంగళవారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి సందర్భంగా వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రామికుల, అణగారిన వర్గాలకోసం నవ సమాజానికై పరితపించిన మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన నేటి సమాజానికి ఆదర్శనీయుడని కొనియాడారు.వివేక ఫౌండేషన్ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి మాట్లాడుతూ 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల ఆరాచకాలతో ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో రజాకార్లకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజా చైతన్యం కలిగించి, జైలుజీవితం గడిపిన మహనీయుడు దాశరథి అన్నారు.ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ అచ్యుతరామశర్మ, తీగల వేణు, వివేక ఫౌండేషన్ ఉపాధ్యక్షులు శేరి శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, భాషపంగు సునీల్, ధనుంజయ చారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదనడం సిగ్గుచేటు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మూరత్వానికి నిదర్శనం**

**బిజెపి బీసీ వ్యతిరేక చర్యలు మానుకోవాలి.. జాజుల**



**మిర్యాలగూడ, జూలై 22 (జనంసాక్షి)**
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఢిల్లీలోని మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాదని వాటిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చలేమని చెప్పడం ఆయన మూర?త్వానికి నిదర్శనం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బిజెపి వారు గల్లీలో ఒక మాట ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారని అసలు బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరేమిటో స్పష్టం చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ఎన్.రామచంద్రరావుకు బిజెపి అధ్యక్ష పదవి ఇస్తే ఇలాగే మాట్లాడతారని అన్నారు. బిజెపి బీసీ వ్యతిరేక చర్యలు మానుకోవాలని లేకపోతే భవిష్యత్తులో బిజెపి పార్టీకి పుట్టగతులుండవన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘం మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ల వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, మారపల్లి సావిత్ర మాదిగ,భాను,గోపి, విగ్నేష్, రోహిత్, నిఖిల్, వెంకటేష్, సుధీర్, అఖిల్, విష్ణు, అజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## కల్వర్టును ఢీకొని కారు దగ్ధం



**కోదాడ, జులై 22 (జనం సాక్షి):** హైదరాబాదు నుండి విజయవాడ వెళుతున్న కారు జాతీయ రహదారిపై కొమరబండ వై జంక్షన్ వద్ద కల్వర్టును ఢీకొని ఒకేసారి మంటలు అంటుకున్నాయి. విషయం తెలుసుకున్న కోదాడ అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలాన్ని చేరుకొని మంటలు అదుపులోకి తెచ్చారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరూ సురక్షితంగా బయటపడినారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కోదాడ, జులై 22 (జనంసాక్షి):** కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ అర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధి అధ్యాపక పోస్టులకుదరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. హదసరాణి మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న జువాలజీ, ఇంగ్లీష్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేందుకు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు పీహెచ్ డి, నెట్, సెట్ అదనపు అర్హతతో పాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఓసి, బీసీ విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టు పీజీ లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల25 శుక్రవారం సాయంత్రం 4:30 లోపుకళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత



**చౌటుప్పల్ జూలై 22 (జనం సాక్షి):** మండల పరిధిలోని పంతంగి గ్రామ టోల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా గోవులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనాన్ని గుర్తించి పట్టుకున్నారు. 08 గోవులను కోదాడ సంత నుండి కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని బహదూర్‌పూర్‌కు తరలిస్తున్న జానకినగర్, సూర్యాపేటకు చెందిన వాహనం డ్రైవర్‌ను బానోతు సురేందర్, . కోదాడకు చెందిన వాహనం యజమాని యూసుఫ్ (30)ల పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామీణ రోడ్ల అభివృద్ధి

### పల్లెప్రజల రవాణా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతుంది : ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట జనంసాక్షి** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేసే శాసనసభ్యులు లిజారె ఆదినారాయణలి ఈరోజు దమ్మపేట మండలంలో రూ. 8.42 కోట్ల విలువైన బీటీ రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు గిరిజన గ్రామాల మధ్య కనెక్టివిటీ మెరుగుపరిచే ఈ రోడ్లు ప్రజల రాకపోకలకు చాలా ఉపయోగకరంగా మారనున్నాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలో బీటీ రోడ్లు సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టి పల్లె ప్రజలకు ప్రయాణాలను మెరుగు పరుస్తుందన్నారు అంతేకాకుండా వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లును అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్ రెడ్డి,ఎంపీడీవో రవీంద్రరెడ్డి, ఎంపీఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ సాగర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల జల దోపిడిని అడ్డుకోవాలని బిఆర్ ఎస్వి ఆధ్వర్యంలో జాగృతి, నవ భరత్ కళాశాల విద్యార్థుల తో కరపత్రాల ఆవిష్కరణ జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివ

**భువనగిరి టౌన్, జులై 22 (జనంసాక్షి)** భువనగిరి జాగృతి&నవ భరత్ కళాశాలలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్ల కు తరలించుకుపోతున్న విషయాన్ని విద్యార్థులకు బీఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివకుమార్ కరపత్రాలు పంపిణి చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు శివ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నదే నీళ్ళు,నిధులు,నియామకాలు అనే నినాదం మీదనే తెలంగాణ ఉద్యమం జరిగిందని సాదించుకున్న రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పటి పరిస్థితులను తీసుకొచ్చారని చంద్రబాబు, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్డులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని విద్యార్డులకు పిలుపుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా



కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, BRSV భువనగిరి మండల అధ్యక్షులు కనకాల మహేష్, నియోజవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా, ఏర్పుల అరవింద్, భువనగిరి మండలం యూత్ అధ్యక్షుడు ముల్లె నాగేంద్రబాబు, BRSVబీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, రాసాల రమేష్ యాదవ్, పల్లెపాటి నరసింహ, కొంగల వంశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది మృతికి సంతాపం : సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్

**కోదాడ, జులై 22( జనంసాక్షి):** న్యాయవాది యాతాకుల క్రాంతి మరణానికి సంతాప సూచికగా మంగళవారం కోదాడ కోర్టులో జడ్జిలు కోర్టు రిపరెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ క్రాంతి మంచి భవిష్యత్తు ఉన్న న్యాయవాదని,.ఆమె అకాల మరణం ఆమె కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఆమె చిన్నప్పటి నుండి లాయర్ కావాలనే ఆలోచనతో చదివి,ఇంకాఎంతో స్థాయికి ఎదగాలని కోరుకున్నారని కానీ అర్ధంతరంగా అనారోగ్యంతో మరణించడం భాధాకరమన్నారు.అడ్వకేట్స్ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. తర్వాత బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు ఈ సభకు అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిలి మాట్లాడుతూ క్రాంతి తండ్రి కోర్టు ఉద్యోగం చేస్తూ కూతురు ఉన్నత చదువులు చదివించారని,ఆమెను కోర్టు ఆఫీసర్ గా చూడాలనుకున్నప్పటికి చిన్న



వయసులోనే చనిపోవడం బాధాకరమన్నారు.ఆమె కుటుంబానికి బార్ అసోసియేషన్ అండగా ఉంటుందని చెప్పారు. ఆమె మరణానికి సంతాప సూచికగా ఈ రోజు అడ్వకేట్స్ వర్క్ సస్పెండ్ చేస్తున్నామన్నారు. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు వై సుధాకర్ రెడ్డి, ఎస్ రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు, టి హనుమంతరావు,ఎస్.శరత్ బాబు, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు,ఈదుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం..

కోదాడ, జూలై22( జనం సాక్షి): కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం దాతలు వీడాల వీరభద్రరావు జ్ఞాపకార్థం సతీమణి సరస్వతి కుమార్తెలు, అల్లుళ్లు భారతీ, అంజలి, మాధవి, సంధ్యారాణి లతో పాటు ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు..





## ప్రధానమంత్రి టీ.బి ముక్త్ భారత్ వైద్య శిబిరము

కల్లూరు జూలై 22(జనం సాక్షి)

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో పుల్లయ్య బంజర గ్రామమ్ లో గల ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నందు టీబీ వ్యాధి పై అవగాహన వైద్య శిబిరము డాక్టర్ వినీత్ చే మంగళవారం నిర్వహించడం జరిగినది.టీబీ వ్యాధి సోకడానికి అవకాశం ఉన్న ఈ కింద తెలుపబడిన వ్యక్తులు తరచు టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలిలని సూచించారు.,షుగర్ వ్యాధిగ్రస్తులు ,పోషకాహార లోపం ఉన్నవారు ధూమపానం మద్యపానం చేయువారు. గడచిన 5 సంవత్సరాలలో టీబీ వ్యాధి సోకిన వారు

గడచిన మూడు సంవత్సరల్లో టీబీ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు మురికివాడలో నివసించువారు.టి. బి వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తాయని అన్నారు.అలాగే వ్యాధి లక్షణాలు గురించి వివరించి అనుమానితుల నుంచి తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినీత్,సూపర్వైజర్ రామారావు, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్వై వై.సురేష్,, ఏఎన్ఎం విజయలక్ష్మి, నిర్మలా,ఆశా కార్యకర్తలు పుష్ప,రాణి, జములమ్మ, లక్ష్మీ , జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇల్లందు సిఐగా తాటిపాముల టేకులపల్లి సీఐగా బత్తుల

**టేకులపల్లి, జులై 22(జనంసాక్షి):**





టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన తాటిపాముల సురేష్ ఇల్లందు సీఐ ( ఎస్ హెచ్ ఓ) గా, ఇల్లందు సీఐగా విధులు నిర్వహించిన బత్తుల సత్యనారాయణ టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమితులైనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో తాటిపాముల సురేష్ టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించి, టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు. బత్తుల సత్యనారాయణ కూడా గతంలో టేకులపల్లి ఎస్సైగా విధులు నిర్వహించి, ప్రస్తుతం తిరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమితులయ్యారు. వీరిద్దరూ గతంలో కోరం కనకయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైలుగా విధులు నిర్వహించగా, ప్రస్తుతం కోరం కనకయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా సీఐలుగా ఇక్కడ విధులు నిర్వహించడం విశేషం.

## అనర్హుల స్థానంలో అర్హులకు ఇల్లు కేటాయించాలి

**మధిర, జులై 22 జనం సాక్షి:**

మధిర మండలంలో అనర్హుల స్థానంలో అర్హలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇటీవల పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హుల స్థానంలో అర్హులకు స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన పిధివిధానాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయలేదని, గ్రామాల్లో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం వికలాంగులకు వంటరి మహిళలు వితంతువులు రేకుల షెడ్ లో నివాసం ఉండే వారికి అర్ధ ఇండ్లలో ఉండే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా పొలాలు పక్కా ఇల్లు ప్రభుత్వ ఉద్యోగులు గత ప్రభుత్వంలో ఇల్లు పొందిన వారు కి ఇల్లు మంజూరు చేయడం జరిగింది వెంటనే విచారించి వారి కి కేటాయించిన ఇళ్లను అర్హులైన పేదలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య బడిత్యలాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు తేజావత్ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఏకలవ్య మోడల్ స్కూల్ లో వైద్య శిబిరం

**టేకులపల్లి, జూలై 22 (జనంసాక్షి):**

టేకులపల్లి మండలంలోని బద్దు తండాలో గల ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ లో మంగళవారం సులానగర్ పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం ఏకలవ్య పాఠశాలలోని 108 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు దాని దుష్పరిమాణా లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశాంత్ కృష్ణ, ధరణి,స్వప్న,భవాని, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ ముత్యాలమ్మ తల్లి..

**చర్ల (జనం సాక్షి):**



చర్ల లోని ముత్యాలమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. నిన్న భక్తి భావంతో పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న భక్తులు ఊరేగింపుగా బోనాలను తీసుకొచ్చి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి సమర్పించారు. అందరూ సుభిక్షంగా ఉండాలంటూ ఆలయంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం చివరి వారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ముత్యాలమ్మ అమ్మవారు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేశారు. భక్తులు భక్తి భావంతో ఆలయ ప్రదక్షణ చేసి మొక్కుబడును సమర్పించుకున్నారు.

## మంత్రులను కలిసిన అఖిల భారత క్రైస్తవ సమైక్య నాయకులు

కల్లూరు జూలై 22(జనం సాక్షి)

క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ,సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అఖిల భారత క్రైస్తవ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ తన బృందంతో కలసి మంగళవారం మెమొరాండం అందజేశారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్,కమ్యూనిటీ హోల్ ఏర్పాటు చేయాలని, బీసీ (సీ) సర్టిఫికెట్ ఇవ్వాలని, నూతనంగా నిర్మించే చర్చలకు పర్మిషన్ ఇవ్వాలని, చర్చిలు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం కొరకు పండ్ ఇవ్వాలని నాయకులు వినతి పత్రంలో కోరారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుపిసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎబినేజర్, ఎం కేనడి రాజు,కే మేశక్ , కె రవి,జి జాన్, ఎం ఒనేసీము,యన్ సుందర్ రాజు పలువురు పాల్గొన్నారు.





## ఎం బంజర్ లో గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు..

### గడపగడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**పెనుబల్లి, జులై 22 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో పాటు సత్తుపల్లి ఎం ఎల్ ఏ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పెనుబల్లి మండలం వివిఎం.బంజర్ గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలుసుకొని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు వస్తున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకోవడం జరిగింది, గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించటం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఫ్రీ బస్సు,రైతు బోనస్,రుణమాఫీ, ఆత్మీయ భరోసా,ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, 500 గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మీ తదితర పథకాల గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది,అలాగే పంటలు ఎండిపోకుండా గోదావరి జలాలను తీసుకురావడం జరిగిందని దీనివలన పంటలు ఎండిపోకుండా కాపాడుకోగలిగామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనతగా వివరించటం జరిగింది, ఈ కార్యక్రమంలో వి ఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య,మిట్టపల్లి కిరణ్ కుమార్,వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య,ఆచంటి శ్రీనివాసరావు,వంగా వెంకటేశ్వరావు,భూక్య ప్రసాద్, ముత్తం సత్యం, గ్యాస్ చౌదరి, మాజీ సర్పంచ్ భూక్య పంతులి, మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వంగా విజయ కుమారి,చదరాశిపల్లి అంకమరావు,తేజవత్ బాజి నాయక్ ,భూక్య హము,గంధం దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్చితానందనలకు ఘన నివాళి

పెనుబల్లి, జులై 22(జనం సాక్షి)

పెనుబల్లి మండలసి. పి.ఎం కమిటీ ఆధ్వర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్చితానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విట్టల్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి 2006 నుండి 20 11 వరకు ముఖ్యమంత్రిగా చేసి కేరళ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడ్డారని, వ్యవసాయ రైతు కార్మిక వర్గం చేదోడు వాదోడుగా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్మించిన చరిత్ర అచ్యుతానందని కొనియాడారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, నాయకులు చిమటవిశ్వనాథం, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకలబాజీ, మిద్దెస్వామి, ఇతర పార్టీ నాయకులు భూక్య.ప్రసాద్ మల్లెల శ్రీనివాసరావు, పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# వి.ఎస్. అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

## పేదల నాయకుడికి నివాళి

**చంద్రుగొండ, జూలై 22 (జనం సాక్షి):** ఈరోజు ఉదయం చంద్రుగొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు రాయి రాజా అధ్యక్షతన, కేరళ మాజీ ముఖ్యమంత్రి మరియు వామపక్ష ఉద్యమ నాయకుడు వి.ఎస్. అచ్యుతానందన్ కి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు పెద్దిని వేణు, రామడుగు వెంకటాచారి లు మాట్లాడుతూ, నంబూద్రి ప్రదీప్, ఏ.కే. గోపాలన్, వి.ఎస్. అచ్యుతానందన్ కేరళలో సామాజిక వామపక్ష ఉద్యమ అభివృద్ధికి గణనీయమైన కృషి చేశారని అన్నారు. ఆయన అవినీతికి వ్యతిరేకంగా, పేదల కూలీ పెరుగుదల కోసం పోరాడిన నాయకుడిగా స్థిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సాఫ్ట్వేర్ రంగ అభివృద్ధికి ఆయన పోషించిన పాత్ర అభినందనీయం. అలాంటి నేత మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్రమైన లోటు అని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అవుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు విప్పర్ల. పెద్ద వెంకటేశ్వర్లు, తలారి. రాంబాబు, అల్లి. ప్రసాద్, తలారి. గిరి, బదుగు.



రవి, తలారి. మధు తదితరులు పాల్గొన్నారు.

## కూతురిని కాలితో తన్నిన తండ్రిపై కేసు నమోదు.

### ఎస్ ఐ మేడ ప్రసాద్

**బూర్గంపహాడ్ జూలై 22 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సక్కుబాయి మంగళవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ కేసు నమోదు చేశారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం సారపాక లోని ఐటీసీ లో పనిచేసే వ్యక్తి తన కూతురు ఐన మైనర్ బాలికను కాలితో తన్నుతూ భయభ్రాంతులకు గురి చేయగా, ఇట్టి సమాచారాన్ని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ సక్కుబాయి విచారణ చేపట్టి బాలిక తండ్రి పై బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ మేడ ప్రసాద్ తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు : డి ఎస్ పి

◆ ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ,హెల్మెట్ ధరించాలి ◆ మీ రక్షణే మా బాధ్యత సహకరించి సమాచారం అందించండి

**మణుగూరు, జూలై 22 (జనంసాక్షి):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. మణుగూరు భగత్ సింగ్ నగర్ లో పోలీసులు మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీలో భాగంగా ఇంటింటికి తిరిగి సరైన పత్రాలు లేని 44 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, సుమారు రూ.25 వేల విలువ గల మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... గంజాయి, మట్కా ,జూదం, బెట్టింగ్ వంటి కార్యకలాపాలపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. మీ పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలి గంజాయి కి అలవాటు పడి యువత జీవితం నాశనం చేసుకోవద్దు. బెట్టింగ్ యాప్స్ ఈజీ మనీ లింక్స్ గేమ్స్ కు కనెక్ట్ కావడం వల్ల మనకు తెలియకుండానే లక్షల్లో డబ్బును పోగొట్టుకుంటున్నారు. ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరించాలి. మీకు ఎలాంటి సమస్యలున్నా ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపించినా నిషేధిత వస్తువులు అమ్మిన పోలీసులకు సమాచారం అందించండి మీ రక్షణ మా బాధ్యత ఎలాంటి సమాచారం అందించిన సత్వరమే









చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఐ లు నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఎస్సైలు రంజిత్, మధు ప్రసాద్, మనీషా, సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై వృద్ధుడు

## కుటుంబ సభ్యులకు అప్పగింత



**మధిర, జూలై 22 జనం సాక్షి :** మధిర పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రైలు పట్టాల వద్ద. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన 80 సంవత్సరాల వృద్ధుడు గొల్ల భూమయ్య మానసిక స్థితి సరిగా లేక పట్టాల మధ్య చెట్ల లో ఉండగా. మధిర రైల్వే ఎస్ఎస్ సుధీర్ మధిర జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ సోపర్ల వేణుగోపాలరెడ్డికి తెటలుపగా వెంటనే ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ,సుదర్శన్, కిరణ్, హెూంగార్డు వెంకన్న ల సహకారంతో వృద్ధుడిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లో ఆశ్రయం కల్పించారు. సదరు వృద్ధుడి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలుపగా కామారెడ్డి నుండి కుమారులు హుటాహుటిన బయలుదేరి తమ తండ్రిని స్వగ్రామానికి తీసుకువెళ్లారు. అతి కష్టం మీద మూడు కిలోమీటర్లు నుండి వర్షంలో సదరు వృద్ధుడిని తీసుకొని వచ్చిన ఆర్కే ఫౌండేషన్ వారికి రైల్వే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన

## ఏడిఏ విజయ చంద్ర , మండల వ్యవసాయధికారి మానస

**చింతకాని , జులై 23 (జనంసాక్షి)** చింతకాని మండల పరిధిలోని కొదుమూరు చింతకాని, కోమట్లగూడెం, పాతర్లపాడు, నాగులవంచ గ్రామాల్లోని



సొసైటీలను, ఫెర్టిలైజర్ షాపు లను మధిర ఏడిఏ విజయ చంద్ర తనిఖీ నిర్వహించారు . ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించి స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని , రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిం చాలని తెలియజేస్తూ. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు అని ప్రైవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , డీలర్లు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని ఏడిఏ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి మానస పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**చంద్రుగొండ, జూలై 22 (జనం సాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని చంద్రుగొండ మండల బిజెపి అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు కార్యకర్తలకు నాయకులకు సూచించారు. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి వర్క్షాప్ ఈరోజు నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలలో ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని పంచాయతీల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రతీ కార్యకర్త పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకుడు టి. నరేంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. బీజేపీ గెలుపు కోసం



ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రాజేష్, మాజీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యుడు భూక్యా కుమార్ నాయక్, జిల్లా నాయకులు మోహన్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రాంపండు, గుగులోతు రాంబాబు, ఉపాధ్యక్షులు కుక్కడపు రామారావు, భూక్యా సావిత్రి, నాగేశ్వరరావు, కోశాధికారి జంగా సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శులు జ్యోతి, తేజ్వత్ బాబు, బోగి అనూష, రశపుత్ర వందనం, ఇశ్లవత్ రవి, అయోధ్య రామయ్య తదితరులు పాల్గొన్నా